## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.రాజశేఖర్ రెడ్డి

## రిట్ పిటిషన్ నెంబరు.65/2015

**<u>ఉత్తర్వు:</u>**

పిటిషనర్ తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను, మైన్స్ అండ్ జియాలజి, హోంశాఖ తరపున విద్యావంతులైన ప్రభుత్వ న్యాయవాదుల వాదనలను విన్నాము.

2. ఈ రిట్ పిటిషన్ లో ఎపి.31 టిడబ్ల్యు.9200,ఎపి.31 టిడబ్ల్యు.9533 మరియు ఎపి31 టిడబ్ల్యు.9553 రిజిస్ట్రేషన్ నంబర్లు గల తన లారీలను నాలుగో ప్రతివాది నిబంధనలకు విరుద్ధంగా స్వాధీనం చేసుకున్నాడని పిటిషనర్ ఆరోపణ.

3. ఇసుక అక్రమ రవాణా జరిగిందన్న ఆరోపణలున్న వాహనాలను స్వాధీనం చేసుకునే అధికారం గతంలో జి.ఓ.యం.యస్ నంబరు.186, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ (మెన్స్-1) డిపార్ట్మెంట్ తేది.17-12-2013. పరిధిలో ఉండేదని కానీ ఆ జి.ఓ యం.యస్. నంబరు.95 ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ (మైన్స్-IV)డిపార్ట్మెంట్ తేది.28-08-2014 వచ్చిందనడంలో ఎటువంటి వివాదము లేదు.

4. పిటిషనర్ తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఇదే విధమైన సందర్భాలలో, ఈ కోర్టు 16-12-2014న డబ్ల్యు.పి.నంబరు. 38357/2014 పరిష్కరించిందని కోర్టుకు నివేదించాడు.

5. ఈ అంశంలో మైన్స్ అండ్ జియాలజి తరపున విద్యావంతుడైన ప్రభుత్వ న్యాయవాది విభేదించలేదు. అయినా ఈ కేసులో నేరం నమోదైనట్లుగా కోర్టుకు నివేదించాడు.

6. 16-12-2014న ఈ కోర్టు డబ్ల్యు.పి.నంబరు.38357/2014లో వెలువరించిన తీర్పును పరిశీలనగా చదివిన మీదట వివేకవంతుడైన న్యాయమూర్తి జి.ఓ.యం.యస్.నంబరు.95 తేది. 28-08-2014లోని రూల్ నెంబరు.18 ని పరిశీలించినట్లుగా విశదమవుతోంది.

7. అదే తరహా ఉత్తర్వులననుసరించి వాహనాలను స్వాధీన పర్చుకున్న అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా పిటిషనరును ఆదేశించడమైనది. సదరు అధికారి ఆ దరఖాస్తు అందిన తేది నుంచి మూడు రోజుల్లో తనిఖీల్లో అక్రమ రవాణా కోసం వాహన్నాని వినియోగించడం తొలిసారి లేక రెండోసారి దొరికిందా అన్న విషయం పరిశీలించాలి, ఆ తర్వాత నిర్దేశించిన ప్రకారం జరిమానా చెల్లింపుతో వాహనం విడుదల చేసే విషయం పరిశీలించాలి. ఒక వేళ, తనిఖీల్లో, అందుకు భిన్నంగా వాహనాలను మూడు, నాలుగు సార్లు నేర ఆరోపణలపై, సంబంధిత అధికారి వాహనాలను విడుదల చేసే విషయాన్ని రూల్ 18(vii) కు అనుగుణంగా పరిశీలించి, వాహన యజమాని వాహనాలను స్వాధీన పర్చుకున్న అధికారి సూచించిన సమర్థత న్యాయస్థానం ఆ వాహనాలను ప్రవేశ పెట్టాలని ఆదేశించినప్పుడు తీసుకురాగలనన్న పూచీ పత్రం సమర్పించిన తర్వాతే ఆ వాహనాలను విడుదల చేయాలి.

8. ఉత్తర్వులు వెలువరించడానికి సంబంధించి ఈ యావత్తు అభ్యాసం పిటిషనర్ నివేదన పత్రం సమర్పించిన తేది నుంచి మూడు రోజుల్లో గా ముగించాలి; మరియు రూల్ 18 (i) (ఎ) పరిధిలోకి వచ్చే అభియోగాల పైన నిర్ధేశిత జరిమానా చెల్లింపులు జరిగిన తర్వాత వాహనాలను విడుదల చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడమైనది; మరియు ఇతర అభియోగాలలో రూల్స్ లోని రూల్ 18 (vii) ప్రకారం బాండ్స్ సమర్పించాలి.

9. ఆ ప్రకారంగా, రిట్ పిటిషన్ పరిష్కరించబడమైనది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.ఫలితంగా, వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే, వాటిని ముగించడమైనది.

**న్యాయమూర్తి ఎ.రాజ శేఖర్ రెడ్డి**

తేదీ: 07.01.2015